వివేకానందనగర్ డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


బోనాల పండుగను పురస్కరించుకుని ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. – అల్లాపూర్, జూలై 28

మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజ్జత్‌నగర్, సాయినగర్‌కాలనీలో బోనాల్లో పాల్గొని పూజలు చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్ కనకదుర్గమ్మ, పోచమ్మ దేవాలయంలో కాలనీ మహిళలు అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. దేవాలయం అధ్యక్షుడు నరసింహ సాగర్, గోవర్ధన్, శ్రీను సాగర్, విక్ర మాచారి, మన్నెంకొండ సాగర్, ఆంజనేయులు సాగర్ తదితరులు పాల్గొన్నారు. – కొండాపూర్, జూలై 28


వివేకానందనగర్ డివిజన్‌లో అమ్మవారి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో వేడుకలో పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

బాలానగర్‌లో అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

ఫతేనగర్ పోచమ్మ ఆలయంలో అమ్మవారి సేవలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

మూసాపేట చిత్తారమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ శిరీషాబాబురావు

జగద్గిరిగుట్టలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

నిజాంపేట్ చెర్ల ఎల్లమ్మ ఆలయానికి బోనాలతో వస్తున్న మహిళలు

- **అమ్మవారి ఆలయాలను సందర్శించి దర్శించుకున్న ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, అరెకపూడి గాంధీ, కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్లు, అధికారులు, భక్తులు**

మియాపూర్/మూసాపేట/బాలానగర్/జగద్గిరిగుట్ట/దుండిగల్/కుత్బుల్లాపూర్/శేరిలింగంపల్లి, జూలై 28: అమ్మకు బోనం.. అమ్మలగన్న మాయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మకు భక్తులు బోనాలు సమర్పించారు. ఆషాఢమాసం బోనాల పండుగ సందర్భంగా ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, ఫతేనగర్, మూసాపేట, బాలాజీనగర్, కేపీహెచ్‌బీకాలనీ, అల్లాపూర్ డివిజన్ల పరిధిలోని అమ్మవార్ల ఆలయాలు భక్తుల సందడితో కిటకిటలాడాయి. కూకట్‌పల్లి చిత్తారమ్మ ఆలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణలు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా ఓల్డ్‌బోయిన్‌పల్లిలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, బాలానగర్‌లో కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, ఫతేనగర్‌లో కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, బాలాజీనగర్‌లో కార్పొరేటర్ శిరీషాబాబురావు, మూసాపేటలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా శివసత్తుల పూనకాలు.. పోతరాజుల విన్యాసాలు.. తొట్టెల ఊరేగింపులు.. అమ్మా బైలెల్లినాదో....తల్లి బైలెల్లినాదో అంటూ మార్మోగిన ఆటపాటలతో అమ్మవారికి బోనాలు, తొట్టెల ఊరేగింపు, ఫలహారంబండ్ల ఊరేగింపులతో కూకట్‌పల్లి నియోజకవర్గం దద్దరిల్లింది. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు ముద్దం నర్సింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్ వేర్వేరుగా పలు అమ్మవారి ఆలయాలను సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు.

– మూసాపేట : బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆషాఢ మాసం సందర్భంగా చిత్తారమ్మ తల్లి ఆలయంలో మూసాపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే అమ్మవారికి పూజలు చేశారు. కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాలను మరింత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కృష్ణారావు, శ్రావణ్‌కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా గోపాల్, జగదీశ్, మల్లేశ్, అంజిగౌడ్, రాజు, రవిసింగ్, పి.వెంకటేశ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన ఐటీ వేదిక..

మియాపూర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి పార్ట్ సహా వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, మియాపూర్, హఫీజ్‌పేట్, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్‌లలోని దేవాలయాలు ప్రత్యేక అలంకరణలు, అమ్మవారి పాటలతో సందడి వాతావరణం నెలకొన్నది. కాగా ఉదయం 6 గంటల నుంచి మహిళలు భక్తి సంప్రదాయాలతో అమ్మవారికి కుండలలో నైవేద్యాలు తీసుకువచ్చి భక్తితో ఆలయాల వద్ద బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఫలహారం బండ్లను ఊరేగించారు. కాగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తన కుటుంబ సభ్యులతో కలిసి వివేకానందనగర్ డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు, హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావులు తమ పరిధిలోని దేవాలయాల్లో వేడుకల్లో పాల్గొన్నారు. బోనాల సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

కుత్బుల్లాపూర్‌లో..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు దుండిగల్,కొంపల్లి మున్సిపాలిటీల్లో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుండే ఆయా ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాలను సందర్శించిన ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం నిర్వహించిన బోనాల ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. డప్పుచప్పుల్లు, పోతరాజుల నృత్యాలతో కోలాహలంగా జరిగింది.

శేరిలింగంపల్లిలో..

శేరిలింగంపల్లి : పోతరాజుల విన్యాసాలు, శివసత్తులు నృత్యాలు, డప్పుల దరువు, తొట్టెల ఊరేగింపులతో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింభించేలా వాడవాడల ఆషాఢమాస బోనాలు గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్ల పరిధిలో ఘనంగా నిర్వహించారు. శ్రీ పోచమ్మ, ఎల్లమ్మ, దుర్గమ్మ, పెద్దమ్మ, మహంకాళి అమ్మవార్లకు భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముమ్మరంగా బోనాల ఏర్పాట్లు చేయగా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా బోనాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు.

జగద్గిరిగుట్ట : బోనాల ఉత్సవాల్లో జగద్గిరిగుట్ట, రంగారెడ్డినగర్ డివిజన్లలో కార్పొరేటర్లు విజయశేఖర్‌గౌడ్, జగన్, మంత్రి సత్యనారాయణ పాల్గొన్నారు. పలుచోట్ల వేడుకల్లో మాజీ డీసీసీ అధ్యక్షుడు కేయం ప్రతాప్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి శాంతినికేతన్ కాలనీలో అమ్మవారికి ఘటం తీసుకుపోతున్న భక్తుడు

కూకట్‌పల్లి చిత్తారమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సత్యనారాయణ

చిత్తారమ్మ ఆలయంలో ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్

చిత్తారమ్మతల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్

ఫతేనగర్ పోచమ్మ ఆలయంలో అమ్మవారి సేవలో ఆలయ కమిటీ సభ్యులు

బోనాల వేడుకలో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ తదితరులు

రంగారెడ్డినగర్‌లో కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్


ఫతేనగర్ జవహర్‌నగర్ కాలనీలో కనకదుర్గ అమ్మవారి సేవలో భక్తులు


కేపీహెచ్‌బీకాలనీలో అమ్మవారి సేవలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు

గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలో బోనాల ఉత్సవాల్లో పోతరాజులతో కలిసి పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

గచ్చిబౌలి డివిజన్‌లో బోనాల్లో పాల్గొని పూజలు చేసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

కొంపల్లిలోని ఉమామహేశ్వర కాలనీలో అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న కుత్బుల్లాపూర్ బీజేపీ కో-కన్వీనర్ శివాజీ, ఓబీసీ సెల్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీశ్ సాగర్ తదితరులు

అమ్మవారి ఆలయానికి బోనంతో వెళ్తున్న నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి తదితరులు

నిజాంపేట్‌లోని దుర్గామాత ఆలయంలో పూజలు చేస్తున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ తేజాశ్రీ దంపతులు

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ తదితరులు

వాజపేయినగర్‌లో పూజలు చేస్తున్న బీజేపీ నేతలు


కూకట్‌పల్లి అమ్మవారి ఆలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ సత్యనారాయణ

ఆకట్టుకుంటున్న చేనేత వస్త్ర ప్రదర్శన

మోతీనగర్ కమ్యూనిహాల్‌లో ఏర్పాటు చేసిన కళాసిల్క్స్ ఎగ్జిబిషన్ వినియోగదారులతో సందడి నెలకొన్నది. ఎగ్జిబిషన్‌లో పోంచంపల్లి చీరలు, బెంగాళి జూందాన్ని శారీస్, చం దేరి, రాజస్థాని కోట శారీస్, కళంకారి, బందీని, కాటన్‌శారీస్, ఉప్పాడచీరలు, వెంకటగిరి వన్‌గ్రామ్ గోల్డ్, బెడ్‌షీట్స్, టవల్స్, గృహోపలంకారాలు, కొండపల్లి బొమ్మలు, జ్యూట్ బ్యాగ్స్ తదితర ఎన్నో రకాలను ఆందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు కళాసిల్క్ సొసైటీ ప్రతినిధి వికాస్ జైన్ తెలిపారు. ఎగ్జిబిషన్ ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. – అల్లాపూర్, జూలై 28

కేర్ ఆధ్వర్యంలో ఘనంగా వరల్డ్ హెపటైటిస్ డే

వరల్డ్ హెపటైటిస్ డేలో పాల్గొన్న పలువురు ఐటీ ఉద్యోగులు, కేర్ వైద్యులు, అవగాహన కార్యక్రమంలో జుంబా ఫిట్‌నెస్ నిపుణులు

శేరిలింగంపల్లి, జూలై 28: గచ్చిబౌలిలోని కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం వరల్డ్ హెపటైటిస్ డేను ఘనంగా నిర్వహించారు. కేర్ హాస్పిటల్ వైద్యులు హెపటైటిస్‌పై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఆరోగ్యకరమైన జీవన విధానానికి అవసరమైన శారీరక వ్యాయామాన్ని కలిగి ఉండాలే జుంబా హెల్త్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని రాయదుర్గంలోని దివ్యశ్రీ ఓరియన్‌లో నిర్వహించారు. డెలాయిట్, యాక్సెంచర్, జెన్‌పాక్ట్, వెల్స్‌ఫార్గో సాఫ్ట్‌వేర్ సంస్థలకు చెందిన ఐటీ ఉద్యోగులతోపాటు మైహోం బుజా, ల్యాంక్‌హిల్స్ గేటెడ్ కమ్యూనిటీలకు చెందిన పలువురు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రముఖ ఫిట్‌నెస్ నిపుణురాలు విజయ తుపురాణి ఆధ్వర్యంలో జుంబో ఫిట్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేర్ హాస్పిటల్ హెచ్‌ఓడీ, గ్రాస్ట్రో ఎంట్రాలజిస్టు అశా సుబ్బలక్ష్మి, స్వాతిలతో పాటు పలువురు వైద్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం

మల్లంపేట్‌లోని కేవీఆర్ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ

దుండిగల్,జూలై 28: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు, మల్లంపేట్‌లోని కేవీఆర్ వ్యాలీలో రూ.50లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తున్నామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా పనులు సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడొద్దని, త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు

వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురి నృత్యకారుల ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో కువైట్ నుంచి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువులు చల్లా వేదవల్లి ప్రసాద్ తన శిష్య బృందం తో కలిసి నర్తించిన పలు ప్రదర్శనలు ఆద్యాంతం ఆకట్టుకున్నాయి. వినాయక కౌతం, సరస్వతిస్తుతి, ఆధ్యాత్మ రామాయణ కీర్తన, నారాయణ తీర్థుల తరంగం, దుర్గ స్తుతి, మండూక శబ్దం, దశావతారాలు,కొలువైతివారంగా సాయి, గోవిం ద నామాలు అంశాలను విష్ణు ప్రియ, ఆరాధ్య, నేహా, వేదశ్రీ, ధన్య, శ్రీమోహన, సాయిమణిశ్రీరాగ, వైష్ణవి, కార్తిక, సంజన, షణ్ముఖ లక్ష్మి, సౌమ్య, అనన్యలు కువైట్ నుంచి విచ్చేసి కూచిపూడి నృత్య ప్రదర్శనలిచ్చారు. – కొండాపూర్, జూలై 28